# అతివాస్తవిక కథ

యస్. కె. మోహనరంగాచారి

అంకయ్య ఆడమ్మాయి చేత నడి బజారులో చెంపదెబ్బ తిన్నాడని ఆ ఊరంతా పొక్కిపోయింది...

మిత్రులకు అర్థంకాలేదు అసలు విషయ మేమిటో?...

మిత్రులకేకాదు - ఊళ్ళోవాళ్ళందరికీ యీ విషయం చాలా ఆశ్చర్యాన్ని కల్గించింది....

చాలామంది నమ్మలేక పోయారు.

ఎలాగైనా అంకయ్య చాలామంచి వాడూ, బుద్ధిమంతుడు - యీ విషయం ఆవూళ్ళో అందరికీ బాగాతెలుసు!.... అటువంటి సందర్భంలో అంకయ్య ఆడదాని చేత చెంపదెబ్బ తిన్నాడంటే అతికష్టము మీద నమ్మవలసి వచ్చింది ఆ వూళ్ళో వాళ్ళందరికీ! ....

మిత్రులు కొందరు అడిగారు "ఏమిటి విశేషం? అని....

"అబ్బే! ఏంలేదు" అన్నాడు.

"ఏంలేకపోతే పుకారెందుకు పుడ్తుంది?"

"అదంతా మీకనవసరం

మిత్రులు వదిలేటట్లు లేరు....మళ్ళీ అందుకున్నారు.

"అసలవి కొట్టిందా? ఒట్టిపుకారేనా?" జవాబు కోసం తహ తహ పడ్డారు....

"అబ్బే! .... అబద్ధం ఎందుకూ?.... కొట్టటం మాత్రం నిజం ... కారణం మాత్రం చెప్పదలుచుకోలేదు.''

కారణం తెలుసుకోటానికి చాలా తంటాలు పడ్డారు - కాని, నిష్ప్రయోజనం! ....

'ఏమమ్మా! ఆ అబ్బాయి నెందుకు చెంపదెబ్బ కొట్టావ్?' అడిగారు కొందరు....

'నా మీది మీదికి వచ్చి, కోతి చేష్టలు చేస్తే నేను కొట్టనూ?....' అంది సాగదీసుకుంటూ....

'ఏమిరా! ఆ అమ్మాయి మీదికి అలా పోయావేమిట్రా?' అని అడిగారు.

'అదంతా మీ కనవసరం!'

మిత్రులంతా అయోమయంగా ఉండి... కారణంకోసం పరిశోధన చేస్తున్నారు రాత్రిం పగళ్ళు...

కాని ఏంలాభం లేకపోయింది.

కొన్నాళ్ళయింది....

అంకయ్య రచించిన 'వింత మనస్తత్వాలు' అనే పదిపేజీల స్కెచ్ ఒక పత్రికలో ప్రకటన అయింది....

ఇంకేముంది? మిత్రులలోని అపరాధ పరిశోధకులు అమాంతంగా ఆవిషయంలోని చిదంబర రహస్యం కాస్తా ఆరాతీసి ప్రసారం చేసేశారు.

మర్నాడు వుదయం అవూరంతా పొక్కిపోయింది - 'అంకయ్య పత్రికలో వివిధ మనస్తత్వాలమీద స్కెచ్ వ్రాశాడనీ, అందులో ముఖ్యంగా పరపురుషుడు తన మీది మీదికి వస్తూంటే, ఒక స్త్రీమనస్తత్వం ఎలావుంటుందో వాస్తవికంగా నిరూపించటానికే అంకయ్య ఆ అమ్మాయి మీద మీదకు పోయి చెంప దెబ్బ తిన్నాడనీ, అంతకంటే అతని తప్పు యింకేం లేదనీ'...

ఊళ్ళో వాళ్ళందరూ ముక్కుమీద వేలేసుకున్నారు....

స్నేహితులు అతివాస్తవికత అన్నారు.

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Madras Ed rd Published bv V. KALIDAS, at 12, Thambr Chetty Stre